# నామజపము ఏది మరియు ఎందుకు ?

## ఉపోద్ఘాతము

సాధారణంగా మనిషి జీవితంలో సుఖంకన్నా దుఃఖమే ఎక్కువగా ఉంటుంది. దుఃఖాన్ని సహించే శక్తి, భగవద్‌నామం ద్వారా లభ్యమౌతుంది. భగవంతుడు సచ్చిదానంద స్వరూపం కావున అతడి నామాన్ని జపించడం వలన జీవితం ఆనందముగా మారుతుంది.

కాల మహత్యము అనుసారముగా ప్రస్తుత సూక్ష్మ ఆపత్కాలంలో చెడు శక్తుల యొక్క ఇబ్బందులు బాగా పెరిగాయి. ప్రతి మనిషికి కూడా ఎంతో కొంత మోతాదులో చెడుశక్తుల ఇబ్బందులు కలుగుతూనే ఉన్నాయి. ఈ ఇబ్బందుల మూలంగా మనిషి జీవితంలో నిండు సమస్యలు మరియు దుఃఖమే ఏర్పడుతుంది. ఫలితంగా వారి సాధన సరిగ్గా కొన సాగదు. కావున చెడుశక్తి ఇబ్బందుల నివారణ కొరకు నామజపం ఆయుధముగా వాడుకోవాలి. నామజపం ద్వారా ఆధ్యాత్మిక అభివృద్ధిని సాధించేందుకు ఏ నామజపం

చేయాలి అనే విషయం ఈ లఘు గ్రంథంలో వివరించడం జరిగినది. సాధకులు సాధనలో కొనసాగు తున్న కాలము సాధనలో అభివృద్ధి సాధించిన, సాధించకపోయినా, సాధకత్వము వచ్చిన రాకపోయినా సమిష్టి సాధన (ఉదా. ఆధ్యాత్మ ప్రసారము సేవ) చేస్తూ ఉన్న, లేకపోయినా ఆయా సాధకుల యొక్క స్థాయిని బట్టి వాళ్ళు ఏ నామజపము చేయాలో అనే విషయం ఈ గ్రంథంలో స్పష్టం చేశారు. నామజపంతో పాటు ముద్రలు, న్యాస ఏ విధముగా చేయాలి, అదే విధముగా స్వభావదోషాలు, 'అహం నిర్మూలన' కొరకు 'స్వయం సూచనలు' ఇవ్వడం ఎంత ముఖ్యమో అనే విషయాన్ని శాస్త్రానుసారంగా స్పష్టం చేశారు.

ఈ లఘుగ్రంథంలో చెప్పిన విధంగా నామజపాన్ని చేసి అందరు కూడా ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించాలని 'శ్రీ గురుచరణములో ప్రార్థన!'– **సంకలనకర్త.**

# అనుక్రమణిక

卐 ఉపోద్ఘాతము 6

1. 'నామసంకీర్తనయోగం' దీని వ్యాఖ్య 8

2. జపము 8

3. నామజప మహత్యము 9

4. దుష్ట శక్తుల నుండి కలిగే ఇబ్బందుల నివారణ మరియు ఆధ్యాత్మిక ఉన్నతికై ఏ నామజపం మరియు ఏ పద్ధతులను అనుసరించాలి ? 10

   * ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు స్వభావదోషం మరియు అహం నిర్మూలన అత్యవసరం 19

   * ప్రతిరోజు చేయవలసిన నామజపం, ముద్ర మరియు న్యాస 30

5. నామస్మరణ గురించి వ్యావహారిక సూచనలు 71